క్రిశాంక్ అరెస్ట్ అక్రమం

- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్

మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్

మిర్యాలగూడ, మే 2: బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కొలేకనే పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి మన్నె క్రిశాంక్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.షోయబ్ అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్‌లతో బెదిరించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించడం కాదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్ల మూసివేతపై సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్లు ఉంచారని క్రిశాంక్‌పై ప్రభుత్వం కుట్ర పని అరెస్ట్ చేశారన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన క్రిశాంక్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులను అడ్డుకోని నిరసన వ్యక్తం చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ టీయూ యూనియన్ అధ్యక్షుడు అంజయ్య, బీఆర్ఎస్ పట్టణ యువజన అధ్యక్షుడు యర్రమల్ల దినేశ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, నాయకులు రవీందర్‌నాయక్, ప్రకాశ్‌నాయక్, రవినాయక్, ఈశ్వరాచారి, నాగునాయక్, షేక్ ఫయాజ్ పాల్గొన్నారు.

క్రిశాంక్‌ను వెంటనే విడుదల చేయాలి

శాలిగౌరారం :అక్రమంగా అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి క్రిశాంక్‌ను తక్షణమే విడుదల చేయాలని బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ నాయకుడు వేముల మనోజ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ను రాజకీయంగా ఎదుర్కోలేకనే బీఆర్ఎస్ అరెస్టులతో బెదిరించి పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధిపొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. అక్రమ అరెస్ట్‌లకు భయపడేదిలేదన్నారు.

మర్రిగూడ మండల సమావేశం నేటికి వాయిదా : ఎంపీడీఓ

ఎంపీటీసీల కోరం లేకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

మర్రిగూడ, ఏప్రిల్ 29 : ఎంపీటీసీల కోరం లేకపోవడంతో మండల సర్వసభ్య సమావేశానికి శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ జి.చిన మునయ్య ప్రకటించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఇన్‌చార్జి ఎంపీపీ కట్కూరి వెంకటేశ్‌గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం ఉదయం 11గంటలకు ప్రారంభం కాగా మధ్యాహ్నం 12గంటలకు వరకు కోరం లేకపోవడంతో సమావేశం ఎంపీడీఓ వాయిదా వేశారు. సమావేశంలో జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ ఊరిపక్క సరితానగేశ్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ.యాకూబ్ అలీ పాల్గొన్నారు.

మండల సమావేశానికి ఎంపీటీసీలు రాకపోవడం బాధాకరం

- మర్రిగూడ ఇన్‌చార్జి ఎంపీపీ వెంకటేశ్‌గౌడ్

మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీపీ కట్కూరి వెంకటేశ్ గౌడ్

మర్రిగూడ,మే 2 : మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు రాకపోవడం బాధాకరమని ఇన్‌చార్జి ఎంపీపీ కట్కూరి వెంకటేశ్‌గౌడ్ అన్నారు. మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే సమావేశాన్ని కూడా కొందరు ప్రజాప్రతినిధులు రాజకీయానికి వాడుకుంటున్నారని విమర్శించారు.ఆ కారణంగానే గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి రాలేదన్నారు. శుక్రవారం నిర్వహించే సమావేశానికైనా ఎంపీటీసీలు హాజరై ప్రజల సమస్యలపై చర్చించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలు బీఆర్ఎస్ ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట తాజా మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, సీనియర్ నాయకుడు చెర్కు శ్రీరాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి వట్టికోటి శేఖర్, నాయకులు పగడాల రఘు, సుంకరి మల్లేశ్‌గౌడ్, పోలె సైదులు పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి

గోపి (ఫైల్)

గుర్రంపోడ్, ఏప్రిల్ 2 :మండలంలోని శాఖాజీపురం గ్రామంలో గురువారం అనుమానాస్పద స్థితిలో చెట్టుకు ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ బి.శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. శాఖాజీపురం గ్రామానికి చెందిన ఉడుతల గోపి(30) గీత కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు. ఉదయం కల్లు అమ్మి వస్తానని చెప్పి బైక్‌పై ఇంటి నుంచి వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ బావి వద్ద చెట్టుకు టవల్‌తో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

స్థానికులు గమనించి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి భార్య పావని తన భర్త మృతిపై అనుమానాలు ఉన్నాయని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు చేసింది. దాంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి పిల్లలు లేరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నూతన కార్యాలయం:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపులి : 9182777638

హరీశ్‌రావు రోడ్ షోను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు,మే 2 : చండూరులో శుక్రవారం నిర్వహించనున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు రోడ్ షోను విజయవంతం చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జి గోపగోని వెంకట్‌నారాయణ గౌడ్ కోరారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ కాంక్షిస్తూ శుక్రవారం చండూరులో సాయంత్రం నిర్వహించే హరీశ్‌రావు రోడ్ షోకు నియోజకవర్గంలోని ప్రజలు, పపెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీశ్, మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం, ఎంపీటీసీ చెరుపల్లి కృష్ణయ్య,బీఆర్ఎస్ నాయకులు ఈద శరత్‌బాబు, పోలగోని సైదులు గౌడ్, మారగోని అంజయ్య గౌడ్, పూల వెంకన్న, బొజ్జ శ్రీను, పంతగి స్వామి, గజ్జల బాలరాజ్, వెంకటయ్య, యడవల్లి సురేశ్, ఐతగోని విజయ్‌గౌడ్, వనం లింగయ్య, జక్కలి లోకేశ్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్ షోను జయప్రదం చేయాలి

నల్లగొండ రూరల్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలో శుక్రవారం మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు రోడ్డు షోను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నల్లగొండ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ శ్రేణులు ,ప్రజలు తరలి రావాలని కోరారు.నల్లగొండ పార్లమెంట్ స్థానం బీఆర్ఎస్ పార్టీయే కైవసం చేసుకుంటుందని, కంచర్ల కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలవనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బీరం గోపాల్‌రెడ్డి, రవి, మణిపాల్ పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్: కార్యకర్తలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

మిర్యాలగూడ, మే 2 : మండలంలోని అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ అంబటి వీరారెడ్డి తల్లి లింగమ్మ, వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన కాసర్ల సుధాకర్ మృతి చెందారు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గురువారం ఆయా మృతదేహాలను సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ వేములపల్లి మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు పారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, జగన్, సైదులు, నాగిరెడ్డి, కత్తుల సైదులు పాల్గొన్నారు.

స్వయంకృషి డ్రైవర్స్ అసోసియేషన్ కార్యవర్గం

శాలిగౌరారం, మే 2 : శాలిగౌరారం స్వయంకృషి డ్రైవర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొడ్డు శంకర్, ఉపాధ్యక్షుడిగా టేకుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా చిందాల బీరప్ప, సహాయకార్యదర్శిగా జంపాల నరేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సైదు లు, ప్రచార కార్యదర్శిగా నిమ్మల శంకర్, కోశాధికారి సింగరి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు

మోసకారి కాంగ్రెస్‌ను నమ్మొద్దు : పాశం గోపాల్‌రెడ్డి

గుర్రంపోడ్, మే 2 : కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలను ఇచ్చి ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథ, ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా పథకాలను పూర్తిగా అటకెక్కించే ప్రయత్నం చేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యువజన మండల అధ్యక్ష కార్యదర్శులు కుప్ప పృథ్వీరాజ్ గౌడ్, వేముల యాదయ్య, నాగార్జునచారి, కూనురు సైదిరెడ్డి, మేకల నాగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారం మానుకోవాలి

- పార్టీ కొండమల్లేపల్లి మండలాధ్యక్షుడు దస్రూనాయక్

కొండమల్లేపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దస్రూనాయక్0

కొండమల్లేపల్లి, మే2 : మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయ్యిందని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, యువజన విభాగం మండలాధ్యక్షుడు రమావత్ తులసీరాంనాయక్ సూచించారు. మండల కేంద్రంలో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పట్టించుకోకుండా ప్రతి రోజు బీఆర్ఎస్ లేని పోని ఆరోపణలు చేస్తూ సమయంలో వృథా చేస్తున్నదని విమర్శించారు. మండలంలోని కొందరు బీఆర్ఎస్ నాయకులు స్వార్థం, డబ్బులు, అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మండలంలో బీఆర్ఎస్ పార్టీకి దాదాపు 10 వేల ఓటు మేజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గుండబోయిన లింగం యాదవ్, పేట రమేశ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రమావత్ శ్రీనునాయక్, దాచేపల్లి నరేందర్, పెద్దిశెట్టి సత్యం, రమావత్ శంకర్‌నాయక్, గోవిందునాయక్, వరికుప్పుల పాండు, తోటపల్లి శ్రీను, బీమానాయక్, హరి కృష్ణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న డీఆర్ఓ రాజ్యలక్ష్మి

ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

- డీఆర్ఓ రాజ్యలక్ష్మి

మిర్యాలగూడ, మే 2 : పార్లమెంట్ ఎన్నికలను సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించాలని డీఆర్ఓ రాజ్యలక్ష్మి సూచించారు. పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఓ, ఏపీఓలకు ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు. అనంతరం ఈనెల 3 నుంచి నిర్వహించనున్న ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్‌రావు తాసీల్దార్లు హరిబాబు, శ్రీనివాస్‌శర్మ, ఎంఈఓ బాలాజీనాయక్, ఆర్ ఐలు, ట్రైనింగ్ సిబ్బంది ఉన్నారు.

సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

నిడమనూరు పోలింగ్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సాగర్ నియోజకవర్గ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మూడ్రోపాటు జరుగనున్న శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ ద్వారా అవగాహనను పెంపొందించుకుని పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

పోలింగ్ కేంద్రా ల్లో వసతులపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేపట్టి సిబ్బందికి అసౌకర్యం కలుగకుండా చూడాలని అధికారులను ఇప్పటికే ఆదేశించామన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు పోలింగ్ విధానం పై అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, నాయబ్ తాసీల్దార్ రషీద్, ఎన్నికల సిబ్బంది దాడి రాజిరెడ్డి, సందీప్, సంపత్, అనిల్ కుమార్ తదితరులున్నారు.

ఉపాధి హామీ బిల్లుల చెల్లింపు ఆన్‌లైన్‌లో చేయాలి : డీఆర్‌డీఓ నాగిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

మిర్యాలగూడ, మే 2: ఉపాధి కూలీలకు రూ.150 కూలి కల్పించి లేబర్ రిపోర్ట్ వేతన చెల్లింపు, మెటీరియల్ చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లో చేయాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి ఆదేశించారు. మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఆన్‌లైన్ ప్రతిపాదికన లేబర్ రిపోర్ట్ వేజ్ పేమెంట్ పెరిగితే మెటీరియల్ పేమెంట్ పనులు పెంచుకోవచ్చన్నారు. రూ.200 కన్నా తక్కువ పేమెంట్ వచ్చిస్తే ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్‌ను, ఏపీఓ, పీఓలపై చర్యలు ఉంటాయన్నారు. రోజు కూలి రూ.250 నుంచి రూ.300 వరకు పనులు చేయించాలన్నారు. వన నర్సరీల్లో 5,500 మొక్కలు పెంచి గ్రామసభల ద్వారా ఉపాధి పనులు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిశర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంల పరిశీలన

నల్లగొండ, మే 2: లోక్‌సభ ఎన్నికలల్లో భాగంగా గురువారం నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం సాధారణ పరి శీలకులు మనోజ్ కుమార్, మాణిక్ రావు, సూర్యవంశీ సమక్షంలో కలెక్టరేట్‌లో ఈవీ ఎం గోదాములో ఈవీఎంలను గురువారం మొదటి స్థాయి తనిఖీని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం డిప్యూటీ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఈవీఎంల ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ కరుణాకర్‌రావు

అడవిదేవులపల్లి, మే 2 : మండలంలో బాలెంపల్లి, చిట్యాల గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ కరుణాకర్‌రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎండలు తీవ్రం గా ఉన్నందున ఉదయం 6 గంటలకే వచ్చి పనులు త్వరగా ముగించాలని సూచించారు. వడదెబ్బ సోకకుండా మంచినీటి వసతి, టెంట్, ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రాధా,సీనియర్ మేట్ వాసు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే ప్రభంజనం

- కేసీఆర్ బస్సు యాత్రకు ప్రజల్లో మంచి స్పందన
- కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత ప్రారంభమైంది
- మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ : విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, మే 2: రాష్ట్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించినప్పటి నుంచి ఆ పార్టీ ప్రభంజనం వీస్తుందని, ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాలు పక్కాగా గెలవపోతున్నదని మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. మిర్యాలగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాయమాటలకు ప్రజలు మోసపోయామని ఇప్పుడు అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. రైతుబంధు రైతులందరికీ అందించలేదని, పింఛన్లు పెంచుతామని చెప్పి రూ. 2వేలు ఇస్తున్నారని, కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఊసే లేదని, దీని వల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. యాసంగిలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నా కూడా ఎడమకాల్వకు నీటిని వదిలి పంటలను కాపాడాలన్న సోయి జిల్లాలో ఉన్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షే మం గాలికి వదిలేశారని అన్నారు. కేసీఆర్ బస్సు యాత్రకు అపూర్వ స్పందన రావడంతో బీజేపీ కుట్రలు చేసి ఎన్నికల కమిషనర్ ద్వారా 48 గంటల పాటు ప్రచారం నిషేధం విధించారని అన్నారు. జగదీశ్‌రెడ్డి 10 ఏండ్ల కాలంలో మంత్రిగా ఉండి జిల్లాలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఆరోపించడం తగదన్నారు. జానారెడ్డి 17 ఏండ్ల కాలంలో జరిగిన అభివృద్ధిపై జగదీశ్‌రెడ్డి పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. టెయిల్‌పాండ్ నుంచి ఇటీవల 4టీఎంసీల నీటిని ఆంధ్ర ప్రభుత్వం పులిచింతలకు తరలించిందని, దీని వల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లాకు తీవ్ర మంచినీటి సమస్య రాబోతుందని తెలిపారు. జిల్లాకే చెందిన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి టెయిల్‌పాండ్ డ్యామ్‌కు నీటి విడుదల చేయించి మంచి నీటి సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో తెలంగాణ పక్షాన కొట్లాడేది బీఆర్ఎస్ పార్టీనేనని, ఈనెల 13న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాయకులు హాతీ రాం, కరీం, వీరకోటిరెడ్డి, రవినాయక్, మట్టపల్లి సైదులుయాదవ్, బాలాజీనాయక్, చిట్టిబాబు నాయక్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

తెలంగాణ అస్తిత్వం కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- ఆ పార్టీ దామరచర్ల మండలాధ్యక్షుడు నారాయణరెడ్డి

ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరైన నాయకులు

దామరచర్ల, మే 2: పార్లమెంటులో తెలంగాణ హక్కుల సాధనకు పోరాటం చేసే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపేటతండా, కేజేఆర్‌కాలనీ, గోనియాతండాల్లో గురువారం ఆయన ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి పేదలకు అండగా నిలిచాడని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పథకాలను, కేసీఆర్ ఆనవాళ్లను లేకుండా చేస్తానని బడుగు, బలహీన వర్గాలతో పాటుగా రైతులకు తీవ్రంగా నష్టపరుస్తున్నాడన్నారు. తెలంగాణ హక్కుల సాధనకు పార్లమెంటు పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గం నుంచి కంచర్ల కృష్ణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వీరకోటిరెడ్డి, హాతీరాంనాయక్, ప్రకాశ్‌నాయక్, వీరానాయక్, సచిన్, రాంసింగ్, దస్రూ, లచ్చు, నాగు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ

చందంపేట(దేవరకొండ), మే 2 : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ సూచించారు. అసోసియేషన్ భవనంలో శిబిరాన్ని ఆయన ప్రారంభించి ఆయన మాట్లాడారు. శిబిరంలో పాల్గొనే విద్యార్థులకు గాను నెల్వలపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి కరాటే కిట్ కోసం రూ.10,116 ఆర్థికసాయం అందజేసినట్లు ఆయన తెలిపారు.

ఉదయం 11 గంటల నుంచి శిబిరం ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. ఉమామహేశ్, తాళ్ల శ్రీధర్‌గౌడ్, కృష్ణకిశోర్, నిరంజన్, పంతులాల్‌నాయక్, సురేశ్, రాజ